క్లుప్తంగా

వైఎస్సార్ బీమా సాయం అందజేత



ఎం.జగన్నాథపురంలో వైఎస్సార్ బీమా చెక్ అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): ఎం.జగన్నాథపురంలో మంగళవారం కాలు కురస నూకలక్ష్మి వైఎస్సార్ బీమా సొమ్మును స్థానిక పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఇటీవల కాలు కురస శివ మృతి చెందడంతో మృతుని భార్యకు ఈ బీమా సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సంరక్ష కార్యక్రమంపై వలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. సమగ్ర భూ సర్వేలో పూర్తయిన పాసు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రావి నాగలక్ష్మి, భీముని వెంకటేశ్వరరావు, భీముని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గొడిచర్ల పీహెచ్‌సీకి కుర్చీల వితరణ



కుర్చీలు అందజేస్తున్న ప్రత్యేకాధికారి త్రినాథరావు

నక్కపల్లి : గొడిచర్ల పీహెచ్‌సీకి మండల ప్రత్యేకాధికారి త్రినాథరావు 60 కుర్చీలు సమకూర్చారు. ఆస్పత్రిలో సిబ్బంది, రోగులు, సమావేశాలు జరిగినపుడు వచ్చే వారు కూర్చొనేందుకు కుర్చీలు కొరత ఉంది. దీనిపై స్పందించిన ప్రత్యేకాధికారి తన స్నేహితుల నుంచి విరాళాల రూపంలో 60 కుర్చీలు సేకరించారు. మంగళవారం వాటిని ఆస్పత్రి కమిటీ చైర్మన్ అయిన ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణారెడ్డిలకు అందజేశారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నానాజీ, ఏవో సీతారామరాజు పాల్గొన్నారు.

చురుగ్గా కలుపుతీత పనులు



యండపల్లిలో కలుపు తీస్తున్న కూలీలు

కోటవురట్ల: మండలంలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే నాట్లు దుబ్బు కట్టగా పలువురు రైతులు కలుపుతీత పనులు చేపడుతున్నారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలకు కలుపు తీసి పిండి వేస్తున్నారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజనులో సుమారు 1600 హెక్టార్లలో వరి సాగు జరిగింది. ప్రస్తుతం రైతులు కలుపుతీత పనులతో పాటు తెగుళ్లు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

104 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక: ప్రతీ ఒక్కరూ 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు.మునగపాక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన 104 సేవలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌లో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యాధికారి నంది విమల గిరి మాట్లాడుతూ తాజా ఆహారంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్, పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరం

మునగపాక: జగనన్న గోరుముద్ద పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునగపాక సచివాలయ కన్వీనర్ బొడ్డేడ మహేష్ కోరారు. మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు మెనూ మార్చి రుచికరమైన భోజనం అందిస్తున్నారన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

- వాడవాడలా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జై గణేశా...జైజై గణేశా అంటూ గణనాథుడికి స్వాగతం పలుకుతూ భక్తులు మండపాల్లో స్వామిని కొలువుదీర్చారు. వినాయక చవితి పండగను ప్రజలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. గణపతి బప్పా మోరియా అంటూ స్వామి వేడుకల్లో ఉత్సాహంగా భక్తులు పాల్గొన్నారు. స్వామికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి పూజలు జరిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నక్కపల్లి : గ్రామీణ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయానికి వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా నలుమూలలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. కొండపైకి ఇటీవలే సీసీ రోడ్డు నిర్మించడంతో స్వామివారి దర్శనానికి భక్తులు ఈ రోడ్డుమార్గం ద్వారా కొండపైకి చేరుకున్నారు. భక్తులు స్వామివారికి భారీ లడ్డూలను ప్రసాదంగా సమర్పించారు. నక్కపల్లికి చెందిన మేడేటి శంకర్ 9 కిలోల లడ్డూను అందజేశారు. దేవవరం గ్రామానికి చెందిన చిన్నారులు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో తిరునాళ్ల జరిగింది. సర్పంచ్ గొర్ల నర్సింహమూర్తి, దేవస్థాన మాజీ చైర్మన్ దండుబల



నక్కపల్లి : గణపతిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు

రామరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ సూరిబాబు, పాయకరావుపేట పాండురంగ స్వామి దేవస్థానం సిబ్బంది, శ్రీప్రకాష్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు. నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీషల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

నాడీ వినాయక ఆలయంలో...

పాయకరావుపేట మండలం నామవరంలో వెలసిన నాడీ గణపతి ఆలయంలో చవితి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తమిళనాడులో కుర్తాళం పీఠాధిపతుల వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన నాడీ గణపతి విగ్రహం ఇక్కడ ఉంది. ఎంతో విశిష్టత కలిగిన ఈ స్వామి వారికి జలాభిషేకం చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయనేది భక్తుల నమ్మకం.

ఎస్.రాయవరం: మండలంలోని యువజన సంఘాలు, యూత్ సభ్యులు ఆయా వీధుల్లో మండపాల్లో బొజ్జ గణపయ్యను కొలువుదీర్చారు. ఎస్.రాయవరంలో పంచాయతీవారు సర్పంచ్ భూపతి అప్పారావు,వైఎస్సార్‌సీపీ నాయకుడు కొణతాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి మండపంలో నిలిపారు. పూజలు నిర్వహించారు. అడ్డురోడ్డు ఎస్‌బీఐ సమీపంలో స్థానిక యువకులు సుమారు 8 అడుగుల భారీ విగ్రహాన్ని నిలిపి పూజలు నిర్వహించారు.దార్ల



అచ్యుతాపురం : ఎం.జగన్నాథపురం గ్రామంలో గణనాథుడ్ని ఊరేగిస్తున్న దృశ్యం

పూడి, పెదగుమ్ములూరు మత్యకార గ్రామాల్లోనూ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మునగపాక : మండడలంలో పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ప్రజలు వినాయక చవితి వేడుకలను ఘనంగా జరిపారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ వినాయక విగ్రహ ఊరేగింపులో పాల్గొన్నారు. మునగపాకలోని పురాతన వినాయక ఆలయంలో గణనాథుడిని కొలువుదీర్చి పూజలు చేశారు. తొలిరోజు సాయంత్రం పలు చోట్ల వినాయక నిమజ్జనాలు కూడా జరిపారు.

రాంబిల్లి: మండలంలో వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి స్వామిని పూజించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే పలు చోట్ల వరినాట్లు పనులు పూర్తి కావడంతో రైతులు, కూలీలు ఆనందంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాలుపంచుకుంటున్నారు. పలు మండపాల్లో ప్రతిరోజూ పూజల అనంతరం భజనలు చేస్తున్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలో వినాయక చవితి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన



ఎస్.రాయవరంలో ఊరేగింపుగా మండపం వద్దకు తీసుకువస్తున్న సర్పంచ్ తదితరులు



అచ్యుతాపురం : బ్లూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో..



కాకివాని వీధిలో శ్రీకృష్ణుడి రూపంలో..

వినాయక సెట్టింగ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎం.జగన్నాథపురంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భజనల మధ్య గ్రామంలో గణనాథుడ్ని ఊరేగించారు. అచ్యుతాపురంలో బ్లూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం ఆకట్టుకుంది. వెదురువాడ, జంగులూరు, దుప్పుతూరు, నడింపల్లి, ఇరువాడలో వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

కోటవురట్ల: మండలంలో వీధి వీధిన గణనాథునికి చవితి పూజలు అందాయి. కైలాసపట్నంలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, పార్టీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు గణనాథునికి పూజలు చేశారు. కోటవురట్లలో వైఎ



అడ్డురోడ్డులో యువకులు నిలిపిన భారీ విగ్రహం



మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూజలు చేస్తున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

స్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, కె.వెంకటాపురంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, పాములవాకలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో చవితి సంబరాలు

యలమంచిలి : పెదపల్లి గ్రామంలో భారీ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి వినాయక మాలలు ధరించి స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు జరిపించారు. సోమలింగపాలెంలో పట్టణ సచివాలయ కన్వీనర్ కర్రి శివ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఏటికొప్పాక మేజర్ పంచాయితీలో జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, రాము వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని వినాయకునికి పూజలు చేశారు. పి.ఎన్.ఆర్.పేట, పేటబయ్యవరం , పులపర్తి, లక్కవరం, ములకలాపల్లి, గూండ్రుబిల్లి, పురుషోత్తపురం తదితర గ్రామాల్లో భారీ వినాయకుని విగ్రహాలు నెలకొల్పి వినాయక ఉత్సవాలు జరుపుతున్నారు.



మునగపాకలో వినాయక విగ్రహ ఊరేగింపులో జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ



కైలాసపట్నంలో గణనాథునికి మొక్కుతున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



అచ్యుతాపురం : ఇరువాడ చక్కావారి కొంపలు వద్ద కొలువైన గణనాథుడు



యలమంచిలి టిడ్కో గృహాల వద్ద స్వామికి పూజలు



దిమిలిలో గణనాథుడి సన్నిధిలో పూజలు

కొత్తగా నాలుగు పోలింగ్ స్టేషన్లు

- మొత్తం 20 పోలింగ్ కేంద్రాలకు కొత్త భవనాల పరిశీలన
- యలమంచిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జ్ఞానవేణి

అచ్యుతాపురం(అనకాపల్లి): యలమంచిలి నియోజక వర్గంలో 20 పోలింగ్ స్టేషన్‌ల మార్పు కోసం ప్రతిపాదనలు, క్షేత్ర స్థాయి పరిశీలన జరిపామని యలమంచిలి నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి జ్ఞానవేణి తెలిపారు. అచ్యుతాపురం మండలంలోని రామన్నపాలెంలో గల నేవల్ బేస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన రాజకీయ పార్టీ నేతలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండున్నర కిలోమీటర్ల దూరాన్ని ప్రామాణికంగా తీసుకొని కొత్తగా మునగపాక మండలంలోని గొల్లలపాలెం, రామగిరి, యలమంచిలి మండలం పులపర్తి శివారు గుండ్రుబిల్లి, రాంబిల్లి మండలం నుంచి అచ్యుతాపురం సెజ్ కాలనీకి తరలించిన గురజాపాలేనికి ఒకటి చొప్పున నాలుగు పోలింగ్ స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేసేందుకు భవనాల పరిశీలన జరిగిందన్నారు. మిగిలిన 16 పోలింగ్ స్టేషన్ల మార్పుకు శిథిలమైన భవనాల స్థాన ంలో కొత్త భవనాలను కేటాయించామన్నారు. నియోజకవర్గ పరిధిలో కొత్తగా వచ్చిన దరఖాస్తులు 29,994 ఉన్నాయని, వాటిని కేటగిరీల వారీగా విభజించి పరిశీలన కార్యక్రమం పూర్తి చేసినట్టు వివరించారు. కొత్త ఓటర్లుగా 6,500, తొలగింపు ఓటర్లుగా 9,000 గుర్తించామన్నారు. డోర్ నంబర్, ఫొటో మార్పు, వయస్సు మార్పుకు సంబంధించి 10,300 గుర్తించామన్నారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. ఈ సమావేశంలో మునగపాక మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చింనాయుడు, మునగపాక మండల సీపీఎం కన్వీనర్ ఆళ్ల మహేశ్వరరావు, అచ్యుతాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బైలపూడి రాందాసు, టీడీపీ ప్రతినిధులు లాలం నాగేశ్వరరావు, బీజేపీ ప్రతినిధి మేరుగు కాసుబాబు పాల్గొన్నారు.

దోసూరులో కొత్త పింఛన్ల పంపిణీ

అచ్యుతాపురం(అనకాపల్లి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నర్మాల అన్నారు. మంగళవారం అచ్యుతాపురం మండలంలోని దోసూరు సచివాలయంలో నూతనంగా మంజూరైన 13 కొత్త పింఛన్ల ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో దోసూరు సర్పంచ్ నర్మాల సుజాత, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గండి రాజు, సచివాలయ కన్వీనర్ గొర్లె ప్రసన్నకుమార్, పైలా అప్పలరాజు పాల్గొన్నారు.



దోసూరు సచివాలయంలో కొత్త పెన్షన్ అందజేస్తున్న నర్మాల కుమార్

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మునగపాక : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన క్రీడల్లో ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆమె మంగళవారం అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.సత్య శ్రీనివాస్‌ను అభినందించారు.



నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన గణపర్తి హైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

మునగపాక : బాలబాలికలకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలని సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్ అన్నారు. మెలిపాక సీతారామాలయంలో వినాయక చవితి సందర్భంగా బాల వికాస కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సనాతన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా మహిళా ప్రముఖ్ పోతు రంగారావు,సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, అచ్చియ్యనాయుడు, సత్తిబాబు, ముప్పిడి ఈశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకుడు గంగాధర్

ఉక్కు ఉద్యమానికి మద్దతుగా బైక్ యాత్ర



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న దేముడునాయుడు తదితరులు

రాంబిల్లి : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించడం తగదని సీపీఎం మండల కార్యదర్శి దేముడునాయుడు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యమానికి మద్దతుగా సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే బైక్ యాత్రకు సంబంధించి రాంబిల్లిలో మంగళవారం ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఉత్తరాంధ్రలో 6 జిల్లాల పరిధిలో 1050 కిలోమీటర్లు బైక్ యాత్ర చేసి స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణకు యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శివాజీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా బోధన



విద్యార్థుల నుంచి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రామారావు

కోటవురట్ల : విద్యాప్రమాణాలు మెరుగుపడేలా బోధన ఉండాలని ఎంఈవో రామారావు సూచించారు. స్థానిక గొల్లపేట ఎంపీపీ స్కూల్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. 1వ తరగతి విద్యార్థులతో బోర్డుపై గణితం చేయించారు. పుస్తకాలు పరిశీలించి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జీవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊరెళితే జాగ్రత్తలు తీసుకోండి

పాయకరావుపేట : గ్రామస్తులు ఇంటి నుండి వేరే ఊర్లకు వెళ్ళిన సమయంలో ఇంటికి తాళం వేస్తే ఇంట్లో విలువైన నగలు, డబ్బు, వెండి వస్తువులు ఉంచకూడదని, అలాగే ఇంటి చిరునామా, వివరములు, ఒక లెటర్ ద్వారా పోలీసు స్టేషన్‌కు తెలియజేస్తే, రాత్రి వేళ్లలో ఆయా చోట్ల నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఇంటి ముందు మోటారు సైకిళ్ల పార్కింగ్ చేసినప్పుడు సరైన తాళం వేసి సీసీ కెమెరాలు అమర్చుకుని జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ మేరకు మండలంలో పోలీసులు మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు.

భూముల రీ సర్వేతో ఎంతో మేలు

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష పథకం రైతులకు ఎంతో మంచి కార్యక్రమం అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. భూముల రీసర్వే లో భాగంగా రైతులకు విడుదల చేసి భూమి పాస్ పుస్తకాలను ఆయన మంగళవారం రైతులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూముల ఆన్‌లైన్ సమస్యలు, ఇతర సమస్యలు రీసర్వే ద్వారా పరిష్కారం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు పడాల కృష్ణ, పడాల జగన్ మోహన్ రావు, ఎంపిటిసి యాగదాసు శేఖర్ పాల్గొన్నారు.



రైతులకు పాస్ పుస్తకాలను అందిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు

ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సత్కారం

ఎస్.రాయవరం: రేవుపోలవరం ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన గణిత ఉపాధ్యాయులు స్వర్ణగౌరి ని స్థానిక యువకులు మగళవారం సత్కరించారు. టీచర్స్ డే నాడు ఆమె జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు బంగారి చిట్టి, నూకరాజు, మధు, అప్పలరాజు, రాజు, జగన్నాథం, సత్తిబాబు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

నక్కపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి త్రినాథరావు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వంటి అంశాలపై కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరిస్తున్నారన్నారు. సర్వేలో ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో నెలకు ఒకరోజు పూర్తి స్థాయిలో వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

పాయకరావుపేట : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదరాంభద్రపురం శివారు చిన్న నర్సాపురం, సత్యవరం గ్రామాల్లో బాల వికాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, విజ్ఞానం, యోగా తదితర వాటిపై బోధనలు చేస్తారు. వినాయక చవితి సందర్భంగా చిన్న నర్సాపురం గ్రామంలో బాల వికాస కేంద్రం ప్రారంభోత్సవంలో పీసీసీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ పాల్గొని సుమారు 50 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు, ప్లాంకులు పంచి పెట్టారు. ఒడ్డుమెట్ట వినాయకుని, పాయకరావుపేట కంటోన్మెంట్ వీధిలో గల వినాయకుని గుడిలో స్వామివారిని దర్శించుకున్నారు.



విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ

యలమంచిలిలో వికలాంగ గుర్తింపు శిబిరం నిర్వహించాలి

అచ్యుతాపురం(అనకాపల్లి) : వికలాంగులకు పరికరాలు, కృత్రిమ అవయవాల గుర్తింపు శిబిరం అచ్యుతాపురం పరిధిలోని వికలాంగులకు యలమంచిలిలో నిర్వహించాలని వివేకానంద వికలాంగుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేరుగు నూకరాజు కోరారు. పూడిమడకలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో భాగంగా అచ్యుతాపురం, మునగపాక మండలాలకు అనకాపల్లిని కేటాయించారని, కానీ నియోజకవర్గంలోని అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి మండలాలకు యలమంచిలిలోనే శిబిరం నిర్వహించాలని కోరారు. సమావేశంలో మేరుగు సన్యాసిరావు, పుక్కల మంగరాజు, యజ్జల రాజారావు పాల్గొన్నారు.

పెరటి తోటలతో ఆరోగ్యకరమైన కూరగాయలు



విత్తనాలు అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక: పెరటి తోటల పెంపకం ద్వారా ఆరోగ్యవంతమైన కూరగాయల సాగు చేపట్టవచ్చని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి పేర్కొన్నారు.మునగపాక వెలుగు కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా సభ్యులకు 10 రకాల కూరగాయల విత్తనాలను ఆమె పంపిణీ చేశారు. జయలక్ష్మి మాట్లాడుతూ పెరటి తోటల పెంపకం లక్ష్యంగా ఆరోగ్యవంతమైన కూరగాయల సాగుకు ముందుకు రావాలన్నారు. విత్తనాలు ప్యాకెట్ ధర రూ.6 కాగా పది ప్యాకెట్లకు రూ.60 వంతున కిట్లు అందజేస్తున్నారన్నారు. ఏపీఎం కొండమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.